“ఎవరైనా ఏదైనా ప్రదేశములో ఆగినపుడు, “అఊజు బి కలిమాతిల్లాహి త్తామ్మాతి మిన్ షర్రి మా ఖలఖ్” (నేను అల్లాహ్ యొక్క పరిపూర్ణ వాక్కుల ద్వారా ఆయన సృష్టించిన వాటి కీడు నుండి ఆయన శరణు కోరుతున్నాను) అని పలికినట్లయితే, అతడు ఆ ప్రదేశము నుండి వెడలి పోనంత వరకు అతనికి ఏదీ (ఏ విషయమూ) హాని కలిగించజాలదు”

ఖౌలహ్ బింత్ హకీం అస్సులమియ్యహ్ రజియల్లాహు అన్హా ఉల్లేఖనం : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకగా నేను విన్నాను: “ఎవరైనా ఏదైనా ప్రదేశములో ఆగినపుడు, “అఊజు బి కలిమాతిల్లాహి త్తామ్మాతి మిన్ షర్రి మా ఖలఖ్” (నేను అల్లాహ్
యొక్క పరిపూర్ణ వాక్కుల ద్వారా ఆయన సృష్టించిన వాటి కీడు నుండి ఆయన శరణు కోరుతున్నాను) అని పలికినట్లయితే, అతడు ఆ ప్రదేశము నుండి వెడలి పోనంత వరకు అతనికి
ఏదీ (ఏ విషయమూ) హాని కలిగించజాలదు”. [ప్రామాణికమైన హదీథు] [ముస్లిం నమోదు చేసినారు:]

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన ఉమ్మత్ ను - మనిషి భూమిపై ఎక్కడికి వెళ్ళినా, ఏ ప్రదేశానికి వెళ్ళినా అతడు విరామం కోసం ఆగితే, తనకు కీడు జరుగుతుందని భయపడే ప్రతి విషయము నుండి, ఆ కీడును పారద్రోలే ఉత్తమమైన రక్షణ, ఉత్తమమైన శరణు వైపునకు మార్గదర్శకత్వం చేస్తున్నారు – అది ఏదైనా ప్రయాణములో ఎక్కడైనా ఆగడం కావచ్చు లేదా ఏదైనా ప్రదేశానికి విహార యాత్రగా వెళ్ళి ఉండవచ్చు లేదా మరింకేదైనా ప్రయాణం కావచ్చు; అతడు అల్లాహ్ యొక్క ఎటువంటి లోపము, ఎటువంటి దోషము, కొరత (తక్కువదనం) లేని వాక్కుల ద్వారా, ఆ వాక్కుల ఘనత ద్వారా, వాటి శుభాల ద్వారా, వాటి అమితమైన ప్రయోజనం ద్వారా – కీడు కలిగిన ఉన్న సృష్ఠితాల ప్రతి కీడు నుండి, అతనికి హాని కలిగించే ప్రతి విషయము నుండి, అతడు ఆ ప్రదేశములో ఆగినంత కాలము, అతడు ఆ ప్రదేశమునుండి పూర్తిగా వెడలిపోనంత వరకు క్షేమంగా ఉండేందుకు గాను అల్లాహ్ యొక్క రక్షణ, ఆయన శరణు కొరకు వేడుకోవాలి.

https://sunnah.global/hadeeth/te/show/5932